క్లుప్తంగా

ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు



మాట్లాడుతున్న కమిషనర్ సమ్మయ్య

హుజూరాబాద్: పరిసరాల శుభ్రత అందరి బాధ్యతని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్నారు.పర్యావరణ అనుకూలత నగరాలుగా అభివృద్ధి చేయడానికి వంద రోజుల ప్రణాళిక లో భాగంగా శుక్రవారం పట్టణంలోని 6, 7వ వార్డులలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. తడి,పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలన్నారు. ఇళ్ల సమీపంలో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అనంతరం వార్డులో పిచ్చి మొక్కలను తొలగించడం పాటు మురుగు కాలువలను పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించారు. కార్యక్రమంలో పురపాలక సంఘ మేనేజర్ భూపాల్ రెడ్డి, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సాంబరాజు,అసిస్టెంట్ ఇంజనీర్ సుధాకర్ తదితరులు ఉన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి



మాట్లాడుతున్న ఎర్రబెల్లి సంపత్‌రావు

హుజూరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగిరేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని శిశుమందిర్‌లో నిర్వహించిన వర్క్‌షాప్‌లో మాట్లాడారు. పీఎం మోదీ హయాంలో వికషిత్ భారత్ అమృతకాలం సేవా, సుపరిపాలన నడుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో పేద ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచ దేశాలకు భారత్ ఏంటో అర్థమైందన్నారు. మోదీ నాయకత్వాన్ని ప్రజలు నమ్ముతున్నారని, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమన్నారు. సమావేశంలో నాయకులు గంగిశెట్టిప్రభాకర్,తూముల శ్రీనివాస్,రావుల వేణు, గంగి శెట్టి రాజు, వెంకట్ రెడ్డి, నల్ల సుమన్, బొరగల సారయ్య, కొలిపాక వెంకటేష్, యాంసాని శశిధర్, నరాల రాజశేఖర్,సబ్బని రమేష్ ఉన్నారు.

పీఎం మోదీతోనే దేశానికి ఖ్యాతి



మాట్లాడుతున్న పుప్పాల రఘు

గన్నేరువరం: ప్రధాని నరేంద్రమోదీ పాలనతో దేశానికి విశ్వఖ్యాతి వచ్చిందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు అన్నారు. మోదీ ప్రభుత్వం సంకల్ప సాకారం కార్యక్రమంలో భాగంగా పార్టీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో మండల కేంద్రంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ప్రధాని సమర్థవంతమైన, నిర్ణయాత్మక నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్యం దిశగా ముందుకు సాగుతోందన్నారు. 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన భారత త్రివిధ దళాలకు, ప్రధానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కన్వీనర్ ఏలేటి చంద్రారెడ్డి, కోకన్వీనర్ పుల్లెల రాము, మచ్చ బాలరాజు, ఆటికం రామచంద్రం, బండి తిరుపతి, నందికొండ సురేందర్ రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, స్వామిరెడ్డి, అంజయ్య, లక్ష్మీపతి, విష్ణు, రాములు, జగన్, నరసింహస్వామి, అమర్ పాల్గొన్నారు.

మాదిగ ఎమ్మెల్యేలకు ప్రాధాన్యం కల్పించాలి



మాట్లాడుతున్న సంఘం నాయకులు

జమ్మికుంట: రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో మాదిగ ఎమ్మెల్యేలకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాచపల్లి సాగర్ అన్నారు. శుక్రవారం మండలంలోని విలాసాగర్‌లో మాట్లాడారు. ఎన్నికల సమయంలో మాదిగ సామాజిక వర్గంపై కపట ప్రేమ చూపిస్తూ ఓట్లు దండుకుంటున్నారని, మాదిగలను ఎదగనివ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యావంతుడు, పార్టీ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు మంత్రివర్గంలో చోటు కల్పించాలన్నారు. అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు వంశీకుమార్, రమేష్, రాజశేఖర్, చంద్రగిరి రజినీకాంత్, కుమార్, కల్యాణ్, కొమురయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



హుజూరాబాద్‌లోని బాలికల పాఠశాలలో బడిబాట



గంగాధర: మాట్లాడుతున్న హెచ్‌ఎం శ్రీనివాస్



జమ్మికుంట: కొత్తపల్లిలో...



గన్నేరువరం: జంగపల్లిలో బడిబాట

హుజూరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. ఉపాధ్యాయులు కాలనీల్లో తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాల గూర్చి వివరించారు. అలాగే రంగాపూర్‌గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం మల్లేశం ఆధ్వర్యంలో బడిబాటపై గ్రామసభ నిర్వహించారు.

గంగాధర: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తోందని, తల్లిదండ్రులను పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని హెచ్‌ఎం గోనే శ్రీనివాస్ కోరారు. మండలంలోని రంగరావుపల్లి గ్రామంలో శుక్రవారం బడిబాట గ్రామసభ నిర్వహించారు. ఇంగ్లిష్ మీడియంలో బోధనతో పాటు ఉచిత యూనిఫాం, మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ అందజేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామసభలో కార్యదర్శి మౌనిక, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ లావణ్య, ఉపాధ్యాయులు రాధిక, లక్ష్మి, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

చొప్పదండి: చొప్పదండిలో బడిబాట ఘనంగా నిర్వహించామని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు.విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ర్యాలీ నిర్వహించామన్నారు. అన్నిరకాల సౌకర్యాలు ఉన్న పాఠశాలలో విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవాలని, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, ఎం.ఉమాదేవి లు పాల్గొన్నారు. రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో జరిగిన బడిబాటలో మాజీ ఎంపీపీ చిలుక రవీందర్ పాల్గొన్నారు.

గన్నేరువరం: బడీడు పిల్లలందరిని బడిలో చేర్పించాలని మండల విద్యాధికారి రామయ్య తెలిపారు. గన్నేరువరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడిష్మన్లు పెంచడమే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. జంగపల్లి హైస్కూల్ హెచ్‌ఎం శారద ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు.

సైదాపూర్: బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మండల విద్యాధికారి కె. శ్రీనివాస్‌రెడ్డి కోరారు. మండలంలోని ఎగ్లాస్‌పూర్ లో బడిబాట గ్రామసభలో మాట్లాడారు.

జమ్మికుంట: మున్సిపల్ పరిధి కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థుల మార్కులతో కూడిన బ్యానర్‌తో అవగాహన కల్పించారు. హెచ్‌ఎం జరీనాఅంజుమ్, ఉపాధ్యాయులు రమేశ్, రాజేందర్, ఐలయ్య, సంతోష్‌కుమార్, స్వామి, అవినాష్, రేణుక, స్రవంతి, ప్రమీల, జ్యోతి, సుజాత పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన



మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

మానకొండూర్: వ్యవసాయ అనుబంధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు మండలంలోని కొండపల్కలలో రైతులకు అవగాహన కల్పించారు. వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్‌లో భాగంగా శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రం, పశుసంవర్ధకశాఖ, వ్యవసాయ, ఉద్యానశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. రైతులు వ్యవసాయంలో నూతన పద్ధతులు పాటించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భారతీయ వ్యవసాయ పరిశోదన మండలి శాస్త్రవేత్త డాక్టర్ బ్రజేంద్ర, ఉమేష్, ప్రధాన శాస్త్రవేత్త ఎస్. వెంకటేశ్వరావు, ఉద్యాన శాస్త్రవేత్త వేణుగోపాల్, ఏడీఏ శ్రీధర్ మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలి



రికార్డులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

మానకొండూర్: భూ భారతితో సమస్యలు పరిష్కారమవుతాయని అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ అన్నారు. మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో మాట్లాడారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడ్డారని, ప్రతి రైతు దరఖాస్తును పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమాన్నీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్డీవో మహేశ్వర్, డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య,సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జమ్మికుంట: మున్సిపల్ పరిధి కొత్తపల్లి, రామన్నపల్లి ధర్మారం గ్రామాల్లో తహసీల్దార్ నల్ల వెంకట్‌రెడ్డి అధ్వర్యంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ భూ సమస్యలపై 167 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు సత్యనారాయణ, శంకర్, ఎంపీఎస్‌వో, సర్వేయర్, సిబ్బంది పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తిలో భూ భారతి రెవెన్యూ సదస్సు శుక్రవారం కొనసాగింది. ఐదువందల మంది రైతులు భూసమస్యలపై తహసీల్దార్ రమేశ్‌కు దరఖాస్తులు అందించారు. గురువారం 277 మంది దరఖాస్తులు ఇచ్చారు. ఇందుర్తి రెవెన్యూ పరిధిలో మొత్తం 777 దరఖాస్తులు రావడం రికార్డు అని తహసీల్దార్ అన్నారు. దరఖాస్తులన్నింటిని నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామన్నారు. నాయబ్ తహసీల్దార్ స్వరూపారాణి, ఆర్ఐలు అరుణ్‌కుమార్, తారాదేవి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం





ముగ్గు పోస్తున్న ఎంపీడీవో వరలక్ష్మి, తదితరులు, జమ్మికుంట: లబ్ధిదారులను సన్మానిస్తున్న నాయకులు

మానకొండూర్: మండలంలోని లలితాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు, ఎంపీడీవో వరలక్ష్మీ ముగ్గు పోసి ప్రారంభించారు.నిరుపేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం చేపట్టిందని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రొసీడింగ్ పత్రాలు అందజేత

మండలంలోని రంగపేటలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్‌ను మార్కెటు కమిటీ ఉపాధ్యక్షుడు రామిడి తిరుమల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నాగిరెడ్డి శుక్రవారం అందజేశారు. నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, జీపీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

జమ్మికుంట: మున్సిపల్ పరిధి ధర్మారం, కొత్తపల్లి వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను శుక్రవారం శాలువాలతో సన్మానించి ప్రొసీడింగ్స్ అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందని, అనేక సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో ఇల్లందకుంట శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేశ్, మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, మజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారెపల్లి భిక్షపతి, దేశిని రాధ సదానందం, పిట్టల శ్వేత రమేశ్, నాయకులు ముద్దమల్ల రవి, పోతుల శ్రీనివాస్, వినయ్, సునీల్ పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలవాలి



సీపీఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు

చిగురుమామిడి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలతో పాటు జెడ్పీటీసీని కూడా కైవసం చేసుకోవాలని, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పంచాల శ్రీనివాస్ కోరారు. శుక్రవారం మండలంలోని ఓగులాపూర్ గ్రామానికి మొట్టమొదటిసారి రావడంతో కార్యకర్తలు సన్మానించారు. ఓగులాపూర్ సీపీఐ కంచుకోట అని, అమరుడు ముస్కు రాజిరెడ్డి ఆనాటి దొరలు, పెత్తందార్లకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. నాటి నుంచి నేటి వరకు సీపీఐకి చెందిన వారినే ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవడం సంతోషించదగిన విషయమన్నారు. కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె స్వామి, మాజీ సర్పంచ్ కోమటిరెడ్డి జయపాల్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బూడిద సదాశివ, అందె చిన్నస్వామి, తేరాల సత్యనారాయణ, బద్దం కొండల్లారెడ్డి, శివాజీ, రాజయ్య, రాజు, కుమార్ పలువురు పాల్గొన్నారు.

సమాచారం

→ ఎల్‌ఎండీ ఎస్సైగా శ్రీకాంత్



శ్రీకాంత్‌గౌడ్

తిమ్మాపూర్: ఎల్‌ఎండీ ఎస్‌ఐగా శ్రీకాంత్ గౌడ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి ఎస్‌ఐ వివేక్ కరీంనగర్ వీఆర్‌కు బదిలీ అయ్యారు. 2014 బ్యాచ్‌కి చెందిన శ్రీకాంత్ ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, ధర్మపురి, సిరిసిల్ల, మానకొండూరుతో పాటు ఇటీవల ఇల్లంతకుంట నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఎస్సై మాట్లాడుతూ ప్రజలు సమస్యలపై నేరుగా కలవాలని ఎలాంటి పైరవీలకు చోటివ్వనని స్పష్టం చేశారు. బక్రీద్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

→ ఎస్సైలకు సన్మానం



నరేశ్, నరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

గన్నేరువరం: గన్నేరువరం ఎస్సైగా జి. నరేందర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. వీఆర్ కరీంనగర్ కమిషనరేట్ పరిధి నుంచి బదిలీపై గన్నేరువరం రాగా ఇక్కడి ఎస్సై తాండ్ర నరేష్ కరీంనగర్ కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు. వీరిని యాదవ సంఘం మండల అధ్యక్షుడు సందవేని ప్రశాంత్ యాదవ్, గొల్లపల్లి రవి, పురుషోత్తం కిషన్, కొర్వి శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు.

చొప్పదండి: చొప్పదండి ఎస్సైగా నరేశ్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి ఎస్సై సురేందర్ బదిలీపై కరీంనగర్ వెళ్లారు. నరేశ్‌కు పోలీసు సిబ్బంది స్వాగతం పలికారు.

→ ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపిక

రామడుగు: వెదిర జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి పోలం రాజ్‌కుమార్ ఎన్‌ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్)కు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం రాజమౌళి తెలిపారు. ఇంటర్ వరకు ఏటా రూ. ఆరువేలు స్కాలర్‌షిప్ అందనుందన్నారు.

గన్నేరువరం: జంగపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కనపర్తి సుశాంత్, భూంపెల్లి కీర్తి, ఇరుమండ్ల శ్రీజ ఎంపికైనట్లు హెచ్‌ఎం శారద తెలిపారు.

→ నేటి నుంచి ఉర్సు ఉత్సవాలు

జమ్మికుంట: మండలంలోని బిజిగిరిషరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాలు 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్నారు. వేలాది మంది భక్తులు హజ్రత్ సయ్యద్ ఇంకుషావలీ దర్గాను దర్శించుకొని కష్టాలు తొలిగిపోవాలని, కోర్కెలు నెరవేరాలనిమొక్కులు చెల్లించుకుంటారు. వివిధ జిల్లాల నుంచే కాకుండా మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుంచి భక్తులు ఉత్సవాలకు హాజరవుతారని దర్గా మతావళి మహ్మద్ అక్బర్ అలీ, దర్గా కమిటీ అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్, కమిటీ సభ్యులు తెలిపారు. హుజూరాబాద్ డివిజన్ ఏసీపీ మాధవి, జమ్మికుంట టౌన్ సీఐ ఎస్ రామకృష్ణ బందోబస్తు నిర్వహించనున్నారు.

→ శ్రీమానసాదేవి ఆలయానికి ఆర్టీసీ బస్సు

గన్నేరువరం: వేములవాడ నుంచి మండలంలోని ఖాసీంపేట శ్రీమానసాదేవి ఆలయానికి ఆర్టీసీ సిరిసిల్ల డిపో బస్సు సర్వీసు శుక్రవారం ప్రారంభమైంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. బస్సు సర్వీసుతో రాజన్నసిరిసిల్ల, వేములవాడ, ఇల్లంతకుంటకు చెందిన భక్తులకు సౌకర్యంగా ఉంటుందని ఆర్టీసీ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు చిన్న నర్సింహారెడ్డి, చైర్మన్ చంద్రారెడ్డి, మల్లారెడ్డి, నాగయ్య,రాజ్‌కుమార్, ఆర్టీసీ డ్రైవర్ లక్ష్మణ్, చంద్రయ్య, రాంరెడ్డి, రవి, శివారెడ్డి, ఐలయ్య, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



స్వాగతం పలుకుతున్న ఆలయ కమిటీ సభ్యులు

తూములకు మరమ్మతులు



ఇందుర్తి సంగోజీపేట చెరువు తూముల వద్ద మరమ్మతు పనులు చేస్తున్న కూలీలు

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తి సంగోజీపేట చెరువు తూములకు మరమ్మతు పనులు చేపట్టారు. ఏటా వర్షాకాలంలో చెరువులోకి వచ్చే నీరు తూముల నుంచి లీకేజీ అవుతోంది. దీంతో రెండు పంటలకు సాగునీరు అందాల్సి ఉన్నప్పటికీ లీకేజీతో ఇందుర్తి, గాగిరెడ్డిపల్లి, గునుకులపల్లి, కూనచ్చులపల్లి గ్రామాల రైతులు యాసంగి సాగు చేయలేదు. కాగా చెరువు కింద దాదాపు 530 ఎకరాలు సాగవుతుంది. రైతుల ఫిర్యాదుతో ఇరిగేషన్ శాఖ అధికారులు పలుమార్లు తాత్కాలిక మరమ్మతులు చేయించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం రెండు తూముల మరమ్మతకు రూ.11.20 లక్షల నిధులు మంజూరు చేసింది. అధికారులు పర్యవేక్షణలో పదిహేను రోజులుగా సిమెంటు, కాంక్రీట్ పనులు కొనసాగుతున్నాయి. ఏఈఈలు సుధీర్‌బాబు, కృపాకర్ శుక్రవారం పనులను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపడుతున్నామని తెలిపారు.



ఊరేగింపులో మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



పోతురాజుల విన్యాసాలు

పెర్కపల్లిలో పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

సైదాపూర్: మండలంలోని పెర్కపల్లిలో నిర్మించిన పోచమ్మతల్లి ఆలయంలో శుక్రవారం అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. గ్రామస్తులు ఇంటికో బోనంతో డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుతో ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ వేడుకల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో హన్మకొండ ఎస్సై కొమురెల్లి బోళ్ల శంకరయ్య, పోతురాజు శ్రీనివాస్, కరుణాకర్, దేవేందర్, బుచ్చయ్య, బీఆర్‌ఎస్ నాయకుడు, మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, బత్తుల లక్ష్మీనారాయణ, మాదం స్వామి, పిల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల నిరసన



నినాదాలు చేస్తున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు

చిగురుమామిడి: మండల పరిషత్ కార్యాలయం ఎదుట శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు నిరసన తెలిపారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారికే కట్టబెట్టారని పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, నాయకులు ఆరోపించారు. రాజీవ్ యువ వికాసం పథకంలో అక్రమాలు జరిగాయని, నాయకులు చెప్పిన వారికే రుణాల మంజూరుకు సిఫారసు చేసిన ఎంపీడీవోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పారదర్శకంగా ఎంపిక చేయకుండా అవకతవకలకు పాల్పడ్డారని అన్నారు. నిరసనలో పార్టీ రాష్ట్ర నాయకుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పెసరి రాజేశం, నాయకులు సర్వర్‌పాషా, తాడికొండ సందీప్‌రెడ్డి, సాంబారి కొంరయ్య, రామోజు కృష్ణమాచారి, మాజీ వైస్ ఎంపీపీ భేతి రాజిరెడ్డి, మాజీ సర్పంచులు జక్కుల రవీందర్, సన్నీల్ల వేంకటేశం, బెజ్జంకి లక్ష్మణ్, బోయిని శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మిట్టపెల్లి మల్లేశం, ఆయా గ్రామాల బీఆర్‌ఎస్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

చిడతల రామాయణం



సైదాపూర్: సైదాపూర్‌లో నెల రోజులుగా చిడతల రామాయణం శిక్షణ తీసుకున్న కళాకారులు సైదాపూర్ కొత్త బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన మందిరంలో సీతారాముల పట్టాభిషేకం నాటిక ప్రదర్శించారు. చుట్టు పక్కల గ్రామాలతో పాటు వివిధ గ్రామాల నుంచి జనం తరలివచ్చి కార్యక్రమం తిలకించారు.

కులగణన వాయిదా అన్యాయం

చిగురుమామిడి: కేంద్ర ప్రభుత్వం కులగణన ప్రక్రియను 2027 సంవత్సరానికి వాయిదా వేయడం బీసీ సమాజాన్ని మోసం చేయడమేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్ ఆరోపించారు. శుక్రవారం చిగురుమామిడిలో మాట్లాడారు.

చోరీకి యత్నం

గంగాధర: మండలంలోని మధురానగర్ చౌరస్తా నుంచి బోయినిపల్లి వెళ్లే దారి పక్కన ఉన్న వైన్ షాపు పర్మిట్‌రూంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నించినట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. షాపు యజమాని లింగంపల్లి లక్ష్మణ్ ఫిర్యాదుతో శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

తెగిపడిన విద్యుత్ వైర్లు

గన్నేరువరం: మండలంలోని గునుకులకొండాపూర్ లో ప్రమాదవశాత్తు 11 కేవీ విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. దీంతో వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అనంతరం విద్యుత్ సరఫరా పునరరుద్ధరించినట్లు విద్యుత్‌శాఖ ఏఈ ఆంజనేయులు తెలిపారు. ఒక విద్యుత్ మీటర్ కాలిపోగా విజిలెన్స్ ఏడీ సత్యనారాయణరావు శుక్రవారం పరిశీలించారు.

తహసీల్దార్‌కు వినతి

జమ్మికుంట: మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో 570 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమి కబ్జాకు గురౌతుందని తహసీల్దార్ నల్ల వెంకట్‌రెడ్డికి కుల వివక్ష పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లూరి కిషోర్ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామన్నారు.

రంగరావు సేవలు మరువలేం

వీణవంక: మండలంలోని బేతిగల్ మాజీ సర్పంచ్ గొట్టిముక్కుల రంగారావు ఇటీవల మృతి చెందగా ఆయన విగ్రహాన్ని శుక్రవారం గ్రామంలో ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ విద్యుత్ సబ్ స్టేషన్ కోసం ఎకరం భూమి విరాళంగా ఇచ్చిన గొప్ప వ్యక్తి రంగారావు అని, రామాలయం, శివాలయం నిర్మాణం కోసం తన వంతు సాయం అందించడంతో పాటు రామాలయానికి ఎకరం భూమి విరాళంగా అందించారని గుర్తు చేసుకున్నారు. ఊరి కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని ఆయన సేవలు మరువలేమని అన్నారు. కార్యక్రమంలో గొట్టిముక్కుల రాజేశ్వర్ రావు, చొప్పరి సారయ్య, బాలగొని తిరుపతి, గుజ్జుల రాంరెడ్డి, గొట్టె పుల్లయ్య, కంబాల సంపత్, పల్లెర్ల శ్రీనివాస్, ఇడుమాల శ్రీనివాస్, వెంకటస్వామి, సంపత్, రాజు తదితరులున్నారు.

తహసీల్దార్‌కు ఫిర్యాదు

వీణవంక: వీణవంక పెద్ద చెరువు తూము లీకేజీతో చెరువులోని నీరు వృథాగా పోతోందని మత్స్యపారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ రజితకు ఫిర్యాదు చేశారు. 300 మంది మత్స్యకారులు చెరువుపై ఆధారపడి ఉన్నారని, నీరు వృథాగా పోతుండటంతో చేపలు మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘంమ అధ్యక్షుడు మోటం వెంకటేశ్, రాయిశెట్టి కుమారస్వామి, చుక్కల రవీందర్, రాయిశెట్టి వెంకటేశ్, రమేశ్, రామయ్య, సునీల్ ఉన్నారు.